మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 1 అక్టోబరు 2024 పేజీలు 8

# అద్దె ఇవ్వలేదంటూ గురుకుల పాఠశాలకు తాళం



**ఐజ మేజర్ న్యూస్** : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రానికి చెందిన సోషల్ వెల్ఫేర్ తెలంగాణ గురుకుల పాఠశాల అయిజ మండల కేంద్రంలో సరైన భవనం లేనందున ఎర్రవల్లి మండల కేంద్రంలో అద్దె భవనం తీసుకుని పాఠశాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో గత తొమ్మిది నెలలుగా అద్దె భవనానికి ఎటువంటి అద్దె ప్రభుత్వం నుండి రాకపోవడంతో ఇంటి యజమాని అద్దె ఇవ్వడం లేదని పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను బయటకు పంపిచి తాళం వేశారు. ఈ ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వంకు సమస్యను వివరించామని త్వరలోనే అద్దె వస్తుందని ఇంకొంత సమయం వేచి ఉండాలని అడిగాము కానీ ఎలాంటి స్పందన లేదు , కాబట్టి ప్రభుత్వ తక్షణమే స్పందించి అద్దె చెల్లించి విద్యార్థులను ఉపాధ్యాయులను భవనంలోకి అనుమతించి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో పడవ వేయకుండా ఉండాలని వారి బంగారు భవిష్యత్తుకు మార్గం అవ్వాలని అధికారులను కోరారు.

# స్వయం సహాయక మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి : జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయం వచ్చే యూనిట్లపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై ఆమె సమీక్షించారు. మంత్రులు ,పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు సమస్యల పరిష్కారం పై అయా శాఖల అధికారులకు పంపించిన లేఖలు,ప్రతి పాదనలపై తక్షణ చర్యలు చేపట్టి తీసుకున్న చర్యలను సంబంధిత ప్రజా ప్రతినిధులకు తెలియజేయడమే కాకుండా, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచవద్దని, ఈ సోమవారం నుండి ప్రారంభించిన మండల ప్రజావాణి కార్యక్రమం నిరంతరం నిర్వహించాలని, ఫిర్యాదులను తక్షణం పరిష్కరించడం, లేదా పై స్థాయికి పంపించడం జరగాలని, ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, అన్ని చోట్ల ఆరోగ్య మహిళ క్లినిక్ లు సక్రమంగా నడవాలని చెప్పారు. ఈ కమిటీలలో ఆర్డీవో, డిఎస్పి,జిల్లా సంక్షేమ అధికారులు సభ్యులుగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో అంగన్వాడి కేంద్రాల్లో శానిటేషన్‌తో పాటు ,లైట్లు, ఫ్యాన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలోని ప్రభుత్వ సంస్థలలో పారిశుధ్యం తో పాటు, వాటి సక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు బ్యాంకుల అనుసంధానంతో మంజూరు చేసిన బ్యాంకు రుణాలతో ఎప్పటిలా చట్నీలు, తినుబండారాలు, టైలరింగ్, కుట్లు, అల్లికల వంటి యూనిట్లు కాకుండా వారి కుటుంబాల జీవనోపాదులు పెంచే విధంగా, ఆదాయం వచ్చే యూనిట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణికి( 54)ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులలో ఎప్పటిలాగే రెవెన్యూ, వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు సంబంధించినవి వచ్చాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు, డిఆర్ఓ కేవివి రవికుమార్, జెడ్పి సీఈవో వెంకటరెడ్డి, ఇతర జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# నూతనంగా నిర్మాణం చేసిన చెక్ డ్యాంలను ప్రారంభించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామం వద్ద ఊక చెట్టు వాగులో రూ 12 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన చెక్‌డ్యామ్ అదే విధంగా ముచ్చింతల గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణం రూ 15 కోట్ల 29 లక్షల లతో నూతనంగా నిర్మాణాలు చేసిన చెక్ డ్యాం లను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డితో కలిసి అధికారులు, స్థానిక నాయకులతో ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊక చెట్టు వాగుపై రెండు చెక్‌డ్యామ్‌లు శాస్త్రీయంగా నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో భాగంగా దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు కూడా త్వరలో రుణమాఫీ చేస్తామని తెలిపారు, గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ విడతల వారీగా రుణమాఫీ చేయడంతో అవి వడ్డీకే సరిపోయాయని బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత వైఖరిపై ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

## - వనపర్తి జిల్లా నుండి ముఖ్యమంత్రి ప్రజావాణికి 297 దరఖాస్తులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజావాణి ఫిర్యాదులతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్‌తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి ప్రజావాణిలో చేసుకున్న ఫిర్యాదులను అక్టోబర్, 3 నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి నుండి జిల్లాకు ఇప్పటి వరకు ఆయా శాఖలకు సంబంధించిన 297 ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిని సంబంధిత శాఖలకు పంపించగా ఇప్పటి వరకు 114 ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయని ఇంకా 183 ఫిర్యాదులు ఆయా శాఖల్లో పెండింగ్ లో ఉన్నట్లు తెలియజేశారు. ఎక్కువగా రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడమే కాకుండా ఫిర్యాదు దారుని పూర్తి వివరాలు, సమస్య పరిష్కారంతో ఫిర్యాదు దారుని మనోభావాలు, స్పందనను సమర్పించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా జిల్లా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడుపరిష్కరించి ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ రోజు మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా అధికారులు, మండలాల నుండి వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలి.!

## - పేటలో అట్టహాసంగా జిల్లాస్థాయి యువజనోత్సవాలు
## - యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి
## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్








**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జాతీయ యువజన ఫెస్టివల్‌లో భాగంగా సోమవారం జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్‌లో జాతీయ యువజన ఉత్సవాల ఫెస్టివల్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ఈఫెస్టివల్‌కు జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, జిల్లా స్పోర్ట్స్ చైర్ పర్సన్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జాతీయ యువజన ఫెస్టివల్ భారతదేశంలో ప్రతి ఏడాది స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని నిర్వహించబడే ఒక ముఖ్యమైన పండుగ అని, యువతను ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ యువజన ఉత్సవాలను యువజనోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశం యువతలో దాగివున్న సుజనాత్మకత, సాంస్కృతిక ఆవిష్కరణలను, క్రీడా పోటీలను ప్రోత్సహించడం అన్నారు. ఈ ఫెస్టివల్ యువతలో జాతీయ భావాన్ని, సామరస్యాన్ని, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక విభాగంలో చిన్నారుల చేసిన భరతనాట్య ప్రదర్శనను చూసిన కలెక్టర్ ఆ చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సమాధ్యక్షులు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఈవెంట్ లో పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు వర్క్ షాప్ లో కిడా పోటీలు సోషల్ కార్యక్రమాలు, సైన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో రాణించిన వారిని జాతీయస్థాయికి పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి ఘనీ మాట్లాడుతూ యువత పెడ దోవ పట్టకుండా సన్మార్గంలో నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువత దేశానికి వెన్ను ముక అని తెలిపారు. కాగా ఈ ఫెస్టివల్ లో గ్రూపు ఫోక్ సాంగ్ లో భాగంగా కోస్గి మండలం ముశ్రీఫా జడ్పీహెచ్ఎస్ కు చెందిన విద్యార్థులు మొదటి స్థానం నిలవగా, సోలో ఫోక్ సాంగ్ విభాగంలో దత్తు స్ఫూర్తి డిగ్రీ కాలేజ్ విద్యార్థి మొదటి స్థానంలో నిలిచారు. ఇక సైన్స్ మేళాలో దామరగిద్ద జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. అలాగే ఆద్య నాట్యమండలి చిన్నారులకు సన్మాన%శీ% చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. అబ్దుల్ ఘని, జిల్లా సైన్స్ ఫెయిర్ అధికారి భానుప్రకాష్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్ధన్ రెడ్డి, పల్లె వెంకట్ రెడ్డి, జిల్లాకు చెందిన పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను గుర్తించండి..

### - వారికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేయండి
### - బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ




**రాజాపూర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పురాతన ఇండ్లు దెబ్బతింటున్నాయని... వర్షాలకు కూలుతున్న ఇండ్లను గుర్తించి బాధితులకు ప్రభుత్వప రంగా సహాయం అందించేలా అధికారులు, నాయకులు కృషి చేయాలని రాజాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కావలి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సూర్య దినపత్రిక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాల వల్ల రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన ఉడిత్యాల చిన్న లింగం తండ్రి బుగ్గయ్య, కు చెందిన ఇల్లు కూలిపోయిందని, అలాగే ఉడిత్యాల రాములమ్మ భర్త చంద్రయ్య కు చెందిన ఇల్లు కూడా దెబ్బతిన్నదని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇల్లు కూలిపోయిన బాధితులను గుర్తించి ఆదుకోవాలని కావాలి రామకృష్ణ పేర్కొన్నారు.

## భక్తులకు మంచినీటి సమస్య రాకుండా చూస్తాం మిషన్ భగీరథ ఎస్ ఈ జగదీశ్వర్



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** త్వరలో ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు రాకుండా చూస్తామని ఎస్.ఈ జగదీశ్వర్ తెలిపారు. సోమవారం జాతర మైదానంలో సంపు ఏర్పాటు గాను స్థల పరిశీలన చేశారు. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ నిధుల నుంచి మంచినీటి కోసం 34 లక్షల నిధులు మంజూరు కాగా ఈ నిధులతో జాతర మైదానంలో పైపులైన్లతోపాటు సంపు ను ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎస్ ఈ తెలిపారు. ఎస్ ఈ వెంట ఏ. ఈ రాజు, దేవస్థాన సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నీ సేవలు ఆమోగం : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** జోగు లాంబ గద్వాల జిల్లా %ూూ×% లక్ష్మయ్య 36 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొని పదవిరమణ సంద ర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆయనను అభినందించారు గద్వాల జిల్లాలో సుదీర్ఘ కాలం 25 సంవ త్సరాలు విధులు నిర్వహించి పోలీసు స్టేషన్ నందు క్రైమ్ విభాగం స్పెషల్ బ్రాంచ్ విభాగం ఇంటెలిజెన్స్ విభాగాల్లో అనేక రకాల విభాగాలో వివిధ సేవలు ప్రజలకు డిపార్ట్మెంట్ కు అందించి భావితరాల యువ పోలీసుకు ఆదర్శంగా నిలిచారు ఇటీవల భారత ప్రభుత్వం లక్ష్మయ్యకి రాష్ట్రపతి మెడల్ ప్రకటించడం జరిగింది ఆయన పదవిరమణ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సన్మానించి వారి కుటుంబ సభ్యులను అభినందించారు వీరి స్వస్థలం వనపర్తి జిల్లా నాగవరం పల్లెటూరు గ్రామం నుండి వచ్చి పోలీస్ డిపార్ట్మెంట్ పై ఉచ్చుకతో ఇన్ని రకాల సేవలు చేసి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకువచ్చారు. అని ఎస్పి కొనియాడారు.

## మహిళ సాధికారతతోనే ఆర్థిక అభివృద్ధి : ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజం న్యూస్:** మహిళా సాధికారత తోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవు తుందని దేవరకద్ర శాసనస భ్యులు జి.మధుసూ దన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడేందుకు నూతనంగా తీసుకువచ్చిన మహిళా శక్తి పథకం కింద మూసాపేటలో ఏర్పాటు చేసిన మహిళ శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోధితో కలిసిబుధవారం ప్రారంభించారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహించే మహిళా శక్తి క్యాంటీన్ బాగా నిర్వహించుకుని అభివృద్ధిలోకి రావాలని చెప్పారు. అలాగే మహిళా శక్తి కింద వివిధ యూనిట్లను వారికి కేటాయించిందని, పాలు,డైరీ ఉత్పత్తుల అమ్మకం ,పెరటి కోళ్ల పెంపకం, బ్యాంకుల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాల పథకాల యూనిట్లను ఏర్పాటు చేసి వారికి మద్దతు ఇస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా శక్తి క్యాంటీన్ వద్ద టాయిలెట్ సమస్యలను తీర్చాలని కోరగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌డిఏ నరసింహులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రవి నాయక్‌కి ఘనంగా సన్మానం



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబ్‌నగర్‌పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన 16వ వార్డు బోయపల్లీకి చెందిన విస్లావత్ రవినా యక్‌ని గ్రామ పెద్దలు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి జాతికి మరెన్నో సేవలు చేయాలని, అలాగే జాతి హక్కుల కోసం అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ మోతీలాల్, మాజీ కౌన్సిలర్ శరత్ చంద్ర, మోతీనగర్ కౌన్సిలర్ నర్సింహులు, ముదిరాజ్ సంఘం నాయకులు వడెన్న, జాతీయ మాలమహానాడు స్టేట్ కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, నాయకులు పిట్ల యాదయ్య, హఫీజ్, మారుతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం : మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక వీరప్పయ్య స్వామి దేవాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే విధంగా ఈ సోమవారం కూడా భక్తులకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి లక్ష్మికాంత్ రెడ్డి .వారి తండ్రి యొక్క జ్ఞాపకార్థంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాడులో బిజెపిపార్టీ సభ్యత్వ కార్యక్రమం



**కోయిల్‌కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న గార్లపాడు గ్రామపం చాయతీ లోని బిజెపి నాయకులు బిజెపి పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వారు తెలియజేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు పార్థసారథి, యాదిరెడ్డి, ఆనంద్ రెడ్డి, మల్లారెడ్డి ,రాజు, రమేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిపేరు తెచ్చుకుంటాం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** మారుమూల గ్రామాలలో పుట్టి నీట్ లో మంచి ర్యాంకులు తెచ్చుకొని ప్రస్తుతం వివిధ కాలేజీల్లో సిట్లు పొందడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్రంలోని ఆయా జిల్లాలోని కాలేజీల్లో సిట్లు వచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు. వీపనగండ్ల కు చెందిన ముగ్గురికి సిట్లు రావడం జరిగింది. ఉపాధ్యాయులు జోల్లు గంగన్న శ్యామల దంపతుల కుమారుడు అఖిల్ హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో సీటు సాధించగా. మునీగొండగోపి మాదవి దంపతుల కూతురు అఖిల సంగారెడ్డి లోని ఎంఎన్ఆర్ కాలేజిలో. మండల కేంద్రానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి లావణ్య దంపతుల కూతురు యామిని కరీంనగర్ జిల్లాలోని ప్రతిమ కాలేజీలో సీటు పొందారు. వైద్య విద్య అనంతరం తమ సేవలతో పేదవారికి మంచి జరిగేలా చూసి సమాజంలో మంచిపేరు తెచ్చుకుంటామని సిట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులు తెలిపారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం నిర్మాణ స్థలం కొరకువినతి పత్రం అందజేత



**మదనాపురం మేజర్న్యూస్:** మదనాపురం మండల అధికార మిత్రపక్ష నాయకులు అందరూ కలిసి మన మదనపురం మండలంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం నిర్మాణ స్థల సేకరణ మదనాపురం మండల రజక సంఘానికి సహకరించిన మండల నాయకులు ఈరోజు %వీ=ా% గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల నాగన్న, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, మండల టిబి ఆర్ఎస్ అధ్యక్షుడు బిట్ల యాదగిరి, రాజు సాగర్, మండల బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సిపిఎం మదనాపురం మండల కార్యదర్శి వెంకట్ రాములు, చాకలి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ కోసం యాప్ పై శిక్షణ : జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఝాన్సీ రాణి



**వనపర్తివైద్య విభాగం, మేజర్న్యూస్:** జిల్లాలోని వైద్యాధికారులు, ఏఎన్ఎంల కొరకు ప్రవేశపెట్టిన అమ్మ కోసం యాప్ పై జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఝాన్సీ రాణి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ఏఎన్ఎం లందరికీ ఈ శిక్షణలో గర్భవతులలో ప్రమాదకర పరిస్థితులను త్వరితగతిన గుర్తించడం, చికిత్స అందించడం, తద్వారా శిశు మాతృ మరణాలను అరికట్టడం , తల్లి బిడ్డల సంరక్షణ కొరకు ఈ యాప్ ను ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను గుర్తించి ఇందులో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ శ్రీ హరినాథ్ రెడ్డి, డాక్టర్ నదియా సాదత్ , నర్సింగరావు ఎంసిఎచ్ సూపర్వైజర్, జిల్లా డాటా మేనేజర్ వెంకటకృష్ణారెడ్డి, పరశురాం డాటా ఎంట్రీ ఆపరేటర్ , మిగతా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పాల్గొనడం జరిగింది.

## నల్లమల వాసికి డాక్టరేట్ - అభినందించిన కుమ్మరోని పల్లి గ్రామస్తులు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో గణిత శాస్త్రం విభాగం యందు గత దశాబ్ద కాలంగా అధ్యాప కుడిగా పనిచేస్తున్న మోటమారి మధు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. డా మద్దిలేటి పసుపుల పర్యవేక్షణలో "న్యూమెరికల్ అప్రోచ్ ఆఫ్ హీట్ ట్రాన్స్ఫర్ ఎఫెక్ట్స్ ఆన్ కాసన్ నాన్ఫ్లూయిడ్ మోషన్ వయా స్ట్రెచింగ్ షీట్" (స్ట్రెచింగ్ షీట్ ద్వారా క్యాసన్ నానో ఫ్లూయిడ్ మోషన్ పై ఉష్ణ బదిలీ ప్రభావాల సంఖ్యా విధానం) అనే అంశం పై తీసిస్ సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మధుని అభినందిస్తూ, విస్తృతంగా పరిశోధన చేయడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చునని అన్నారు. డాక్టర్ మధు మాట్లాడుతూ సుదీర్ఘ ప్రయాణంలో నా తోడున్న నా గురువులు ప్రొఫెసర్ శంకర్ బండారి, ప్రొఫెసర్ ధర్మయ్య, ప్రోత్సహించిన డా రమేష్ బాబు,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సిహెచ్ వెంకటేశ్వర్లు,తల్లిదండ్రులకు.

## ఖోఖో టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికైన బీ.రూప



**మక్తల్ మేజర్న్యూస్:** మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వై. శశిరేఖ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తరఫున సెప్టెంబర్ 13 నుండి 15 వరకు హైదరాబాద్ మౌలాలిలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి మూడో స్థానం పొందింది. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ద్వారా ప్రశంసా పత్రము అందుకొని, జాతీయస్థాయి సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఎంపికై, సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 4 వరకు ఝార?ండ్ రాష్ట్ర సిండేగాలో జరుగు జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీలకు తరలి వెళ్లినట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, పిడి బి.రూప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపా రు. జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన వై. శశిరేఖను, అందుకు కృషిచేసిన పిడి, బి.రూపను పాఠశాల హెచ్. యం. వెంకటయ్య, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని పిడి బి. రూప తెలంగాణ రాష్ట్ర తరపున ఖోఖో టెక్నికల్ ఆఫీసర్గా ఎంపికై, జార?ండ్ రాష్ట్రంలో సిండేగాలో జరుగుతున్న జాతీయస్థాయి ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్గా ఎంపికై, జాతీయస్థాయిలో పాల్గొనుటకు తరలి వెళ్లినట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య తెలిపారు. కర్ని పాఠశాల నుండి విద్యార్థిని వై .శశిరేఖ, పిడి.బి .రూప జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటున్నందుకు పాఠశాల హెచ్ఎం వారిని అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఖోఖో టెక్నికల్ ఆఫీసర్గా ఎంపికైన బీ.రూపను తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బి. రూప తండ్రి విశ్రాంత పిఈటి బి. గోపాలం, పాఠశాల హెచ్ యం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు, అభినందించారు.

## దళిత బంధు పేరు చెప్పి డబ్బులు దండుకున్న బిఆర్ఎస్ దళారులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**ఐజ.మేజర్‌న్యూస్:** ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరు చెప్పి బిఆర్ఎస్ నాయకులు, దళారులు అలంపూర్ నియోజకవర్గంలో మండలం అనేక గ్రామాలలో దళితుల నుండిలక్షల రూపాయలు వసూలు చేసి దళితుల జీవితాలను అప్పుల పాలు చేసివారి జీవితాలతో ఆడుకున్నారని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ మద్దిలేటి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయంపై ఎస్పీ స్పందిస్తూ దళితుల పట్ల జరిగిన అన్యాయాన్ని విచారించి దళిత బంధు బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ రమాకాంత్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది( మల్టీపర్పస్ వర్కర్లకు)కి హెల్త్‌క్యాంపు నిర్వహించడం జరిగింది ఇట్టి క్యాంపులో మండల పరిధిలోని అన్ని గ్రామాల మల్టీ పర్పస్ వర్కర్స్ 92 మంది హాజరు కావడం జరిగింది మల్టీపర్పస్ వర్కర్లకి బిపి షుగర్ మరియు నార్మల్ చెక్ అప్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది అంతేకాక మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి ఇన్సూరెన్స్ పాలసీ కూడా అమలు చేయనున్నట్లు ఎంపీడీవో కే వెంకటయ్య తెలిపినారు అంతేకాకుండా రెండు రోజులు అనంతరం వారికి కావాల్సిన డ్రెస్సు మరియు గ్లౌజెస్ తదితర వస్తువులు సప్లై చేయబడును ఇట్టి కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైకు వితరణ



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాల రఘునాథ పాఠశాలకు వనపర్తి పట్టణానికి చెందిన ఆటోమొబైల్ ఎస్ ఎల్ ఎన్ రమేష్ మైక్ సౌండ్ బాక్స్ ను వితరణ చేశారు విద్యార్థులకు ప్రార్థన సమయంలో మైక్ సౌండ్ బాక్స్ ఆవశ్యకత గురించి రమేష్ కు తెలియపరచడంతో ఆయన స్పందించి ఖరీదైన మైక్ సెట్ స్పీకర్ బాక్స్‌ను వితరణ చేశారు ఈ సందర్భంగా రమేష్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానం చేశారు. హెచ్ఎం రమాకాంత్ ఫిజికల్ డైరెక్టర్ జి సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో దేవరకద్ర శాసన సభ్యులు జిఎంఆర్ సూచన మేరకు పార్టీ నాయకులు కలిసి మహిళా లబ్ధిదారులకు 500లకే గ్యాస్ సిలిండర్ మంజూరు పత్రాలను సోమవారం అందజేశారు. ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అమలు చేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనుద్దిన్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కురుమూర్తి ఎత్తిపోతల పథకం చైర్మన్ రాజా వర్ధన్ రెడ్డి నాయకులు అక్కల మహదేవన్ గౌడ్,చింత కుంట శేఖర్,చెట్ల సాయిలు,,డీలర్ లక్ష్మయ్య, ఖాజాబాయి, చెన్నప్ప, ఖాజా రామ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆరోగ్య సిబ్బంది స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ని గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు వారి ఆరోగ్యము సమతుల పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. బిపి షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి కావలసిన ఔషధాలను ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ ఎంపీఓ వెంకటేశ్వర్లు వైద్యాధికారిణి డాక్టర్ శృతి సిహెచ్ఓ సుధాకర్ నర్సింగ్ ఆఫీసర్ శైలజ హెల్త్ సూపర్వైజర్లు పద్మ రోజమ్మ ఫార్మసిస్టు రాజశేఖర్ ల్యాబ్ టెక్నీషియన్ శశి కుమార్ ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి బస్తి దవాఖాన పిల్లర్లకే పరిమితం





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రజా ఆరోగ్యమే పరమావధిగా ప్రజా సంక్షేమమే విధిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో గల మూడో వార్డులో భాగమైన రాజీవ్ నగర్ కాలనీలో బస్తి దవాఖాన నిర్మాణం కోసం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గత మూడు నెలల క్రితం భూమి పూజ చేశారు. కానీ గత మూడు నాలుగు నెలలుగా బస్తి దవాఖాన నిర్మాణానికి నోచుకోక పిల్లర్లకే పరిమితమైంది. ప్రధాన రహదారి నుండి రాజీవ్ నగర్ కాలనీ కి వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారడంతో మున్సిపల్ అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు కానీ కొద్దిపాటి వర్షానికి పూర్తి బురద మయంగా మారుతుంది. ఎమ్మెల్యే గారు స్పందించి బస్తి దావకాన నిర్మాణాన్ని పూర్తిచేసి రాజీవ్ నగర్ కాలనీకి మరియు డబుల్ బెడ్ రూమ్ కు వెళ్లే ప్రధాన రహదారిని సిసి రోడ్డుగా మార్చాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు గత 14 ఏళ్ల క్రితం 2008లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలోనే పేదలకు రాజీవ్ నగర్ కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించారని అట్టి కాలనీలో దాదాపు పేదలు 200 గృహాలు నిర్మించుకున్నారని,ఆ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి సిసి రోడ్డు గా మార్చి కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన వెంటనే అమలుపరచాలి

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మండల ఇంచార్జ్ పెద్దిరాజు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను గ్రామాలలో వెంటనే అమలుపరచాలని కోరుతూ ప్రజావాణిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మండల ఇంచార్జ్ పెద్దిరాజు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల రాకతో గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగైపోతున్న చేతివృత్తులు కమ్మరి, కుమ్మరి, ఎరుకలి, చాకలి, మంగలి, వడ్రంగి, దర్జీ, చేపల వేట,చెప్పులు కుట్టడం, మెకానిక్, వెల్డింగ్ తదితర 14 రకాల చేతివృత్తుల వారికి చేయూతనందించి ఆర్థిక పరిపుష్టి సాధించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లో మండలంలో వందలాదిమంది దరఖాస్తులు చేసుకున్నారని గ్రామపంచాయతీలలో నోడల్ అధికారిగా దరఖాస్తులను పరిశీలించి ధ్రువీకరించాల్సిన పంచాయతీ కార్యదర్శులు విలేజ్ లాగిన్ ఓపెన్ కావడం లేదని లాగిన్ ఐడి, పాస్వర్డు అప్డేట్ కావడం లేదని, ఎంపీడీవో, డిపిఓ ఆఫీసులో లాగిన్ అప్డేట్ అవుతుందని చెబుతూ బిపిఎల్ కుటుంబాలకు చెందిన చేతివృత్తుదారులు విశ్వకర్మ యోజనలో లబ్ది పొందకుండా పంచాయతీ కార్యదర్శులు అడ్డుకుంటున్నారని, జిల్లా కలెక్టర్ సదరు విషయమై తగు చర్యలు తీసుకుని గ్రామాలలో విశ్వకర్మ యోజనను వెంటనే అమలుపరిచే విధంగా ఆదేశాలు జారీ చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షులు కాటమొని శ్రీనివాస్ గౌడ్ విశ్వకర్మ దరఖాస్తుదారులు పోతు తిరుపతయ్య కొక్కు మన్యం వడ్డే వెంకటయ్య పెద్ది శేఖర్ వాకిటి రాములు మండ్ల రామకృష్ణ కుమ్మరి వీరేష్ ఉదార్ల యాదగిరి పెద్ది రమేష్ గొల్ల అంజి మండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ కి గద్వాల జిల్లా రేషన్ డీలర్స్ సమస్యలపై సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రేషన్ డీలర్ మేనిఫెస్టో పెట్టిన విధంగా గౌరవేతనం ప్రకటించాలని, ఒకక్వింటాకి రూ.300 కమీషన్ పెంచాలన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్లులో ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్, హెల్త్ కార్డు ఇవ్వాలన్నారు. దిగుమతి అమాలి ప్రభుత్వమే భరించాలని, ఒక శాతం తరుగు ఇవ్వాలని, ప్రతి నెల ఈ పాస్ నుంచి తొలగించాలన్నారు. తత్కాలిక డ్వాక్రా గ్రూప్ వారికి లేదా కుటుంబానికి దుకాణంలో పర్మినెంట్ చేయాలన్నారు. డీలర్ చనిపోతే దహన సంస్కారాలకు రూ.50 వేలు ఇవ్వాలని, కరోనా మమ్మారితో చనిపోయిన డీలర్లకు ఎటువంటి నిబంధనలు లేకుండా డీలర్ షిప్ ఇవ్వాలనారు. గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వ స్థలంలో రేషన్ దుకాణం నిర్వహణ నిర్వహణకు స్థలం కేటాయించి, కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.20 పైసల కమిషన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం వాట రూ.10 పైసలు ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 2023 వరకు ఏరియర్స్ విడుదల చేసి ఇతర నాణ్యమైన నిత్యవసర సరుకులు పంపించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా దసరా, బతుకమ్మ వేడుకలు

### - దుర్గామాత వేషాధారనలో ఆకట్టుకున్న విద్యార్థులు - అక్షర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యు.మహేందర్





**ఐజ మేజర్ న్యూస్:** సోమవారం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో దసరా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. దుర్గామాత వేషాధారనలో విద్యార్థినిలు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు ముందస్తు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి ఎప్పుడూ గెలుస్తుందని దసరా మనకు బోధిస్తుంది అని అన్నారు. ఇది మనకు సత్యం మరియు ధర్మం యొక్క ప్రాముఖ్యతను చూపుతుంది అని అన్నారు. ఇంకా, ఇది సొరంగం చివరిలో కాంతిపై మనకు నమ్మకం కలిగిస్తుంది భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు దసరాను విభిన్నంగా జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో వారు రాక్షసుడు రావణుడు మరియు అతని సోదరుల విగ్రహాలను తయారు చేస్తారు అని తెలిపారు. అప్పుడు వారు దానిని పేలుడు పదార్థాలతో నింపి బాణంతో కాల్చివేస్తారు, దీని ఫలితంగా అద్భుతమైన బాణాసంచా వస్తుంది అని తెలిపారు. అలాగే, విద్యార్థులు దసరా సెలవుల్లో జాగ్రత్తగా ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు...విద్యార్థులు పండుగ సమయంలో తల్లిదండ్రులతో కలిసి,వేరే వేరే గ్రామాలకి వెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేష్, మాధవి, రాజు, పీఈటీలు నరేష్, శివరాం, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వృత్తికే కానీ సేవకు కాదు : డిడబ్ల్యూఓ రాజేశ్వరి



**లింగాల, మేజర్ న్యూస్:** ఉద్యోగ విరమణ సాధారణ అంశమని, విరమణ వృత్తికి తప్ప సేవా గుణాని కి కాదని డిడబ్ల్యూఓ రాజేశ్వరి అన్నారు మండల కేంద్రమైన లింగాలలో సోమవారం జరిగిన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి పదవీ విరమణ మహోత్సవ ఆత్మీయ కార్యక్రమానికి హాజరయ్యారు. సిడిపిఓ దమయంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన విజయలక్ష్మిని పలువురు పూలమాలలు, శాలువాల తో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి లో ఐసిడిఎస్ పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు.సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకంలో విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్ గా పదేళ్ళ పాటు పనిచేసి పదోన్నతి పై సూపర్వైజర్ గా 24 ఏళ్ళ సుదీర్ఘంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సామాజిక స్పృహతో నిర్వర్తిస్తూ ఉన్నతమైన సమాజం కోసం పనిచేయడం ఆదర్శనీయమని అన్నారు. విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వృత్తికి వన్నెతెస్తూ విరమణ చేసిన విజయలక్ష్మి సామాజిక సేవకు పునరంకితం కావాలని సూచించారు. సిడిపిఓ ధమయంతి, సూపర్వైజర్ గిరిజ, వివిధ ప్రాంతాల సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఉద్యోగస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమస్యలను వెంటనే పరిష్కరించండి
### - సిడిఎంఏకు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఆలంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని హైదరాబాద్లోని సిడిఎంఏ విపి గౌతమ్‌కు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డిలు కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీలో ఉన్న పెండింగ్ పిల్లలను అలాగే అకౌంటెంట్ ఉద్యోగిని 16 మంది ప్రైవేట్ ఉద్యోగస్తులను ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సిడిఎంఏ విపి గౌతమ్ను కోరారు. సానుకూలంగా స్పందించిన సి డి ఎం ఎ వీపీ గౌతమ్ త్వరలోనే అలంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు ఇంతియాజ్, దేవరాజు, ముక్తార్ ,సుష్మ, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ ఫీవర్ పై అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యం లో డెంగ్యూ జ్వరాలు పెరుగుతున్న దృష్ట్యా మైక్రోబయాలజీ విభాగం సిబ్బంది, స్టూడెంట్స్ డెంగ్యూ జ్వరం పై పకడ్బందీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఇలాంటి కార్యక్రమాల ఆవశ్యకతను ప్రోగ్రాం చైర్మన్ ప్రొ.వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ జె. శ్రీదేవి డెంగ్యూ జ్వరాన్ని అరికట్టడానికి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు పోస్టర్లు ప్రదర్శించి వివరించారు. రోగ కారకాల గురించి, వైరస్ లను వ్యాప్తి చేయడంలో దోమల పాత్ర, సంకేతాలు మరియు రోగనిర్ధారణ మరియు లక్షణాలు, ముఖ్యముగా దాని నివారణ చర్య గురించి, మన చుట్టూ ఉన్న పరిశుభ్రతను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో, ముఖ్యంగా చెత్తను శుభ్రపరచడం పై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.వి. పద్మ అనురాధ, అమీనా బేగం, సిబ్బంది మరియు స్టూడెంట్స్ కార్యక్రమంలో ఉత్సాహాన్ని నింపారు.

## చేనేత వస్త్రాల తయారీ పై విద్యార్థులకు అవగాహన



**అమరచింత, మేజం న్యూస్:** చేనేత వస్త్రాల తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న అమరచింత చేనేత ఉత్పత్తి కేంద్రంలో ఉన్న చేనేత మగ్గాలపై తయారు చేస్తున్న నూలు, పట్టు వస్త్రాలను తయారు చేస్తున్న విధానంపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు చేనేత హ్యాండ్లూమ్ కంపెనీని సందర్శించి పరిశీలించారు. చేనేత మగ్గంపై తయారు చేస్తున్న పట్టు వస్త్రాలకు ఉపయోగిస్తున్న పట్టు, జర్రీ, నూలును ఉపాధ్యాయులు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఏడవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర పాఠ్యాంశంలో ఉన్న చేనేత వస్త్రాల తయారీ గూర్చి విద్యార్థులకు బోధించినట్లు ఉపాధ్యాయులు అగ్రిప్ప, అనురాధలు తెలిపారు. విద్యార్థులు ఆ కేంద్రంలో చేనేత మగ్గాలకు ఉపయోగించే ముడి సరుకులను, పరికరాలను ప్రత్యక్షంగా చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సునీత బండారి, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రథమ స్థాయి బహుమతులను సాధించిన సన్ షైన్ స్కూల్ విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే మరియు కుంగ్ ఫు ఛాంపియన్షిప్ – 2024 పోటీలలో స్థానిక సన్ షైన్ స్కూల్ విద్యార్థులు రాజేశ్వరి మడివాల్ మరియు జి అభిలాష్ పాల్గొని ప్రథమ స్థాయి బహుమతులను కైవసం చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ సాధన విద్యార్థులను అభినందించారు. కరాటే మాస్టర్ అశోక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహాల జోనల్ స్థాయి క్రీడ ఎంపికలు జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో అన్ని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నజోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని క్రీడాకారుల ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ మాట్లాడుతూ క్రీడల్లో మానసిక శారీరక ఉల్లాసాన్నిస్తాయని,ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పొంది ఉండాలని నల్లమల నుంచి గిరిజన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అన్ని సహాయ సహకారాలు తోడ్పాటు అందిస్తుందని, అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియంను రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంగా మారుస్తూ అన్ని హంగులు సదుపాయాలతో స్టేడియాన్ని తీర్చి దిద్దడం జరుగుతుందని అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాల్లో ఉన్నటువంటి విద్యార్థులను రాష్ట్ర జిల్లా స్థాయిలో రాణించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయి , క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో క్రీడాలకు ఎక్కువగా ప్రాధాధిస్తుందని అందులో భాగంగా అన్ని ప్రాథమిక పాఠశాలలకు జిల్లా పాఠశాలలు కూడా ఎక్కువ శాతం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ మాధవరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, నాయకులు గోపాల్ రెడ్డి రామనాథం, ఇతర సీనియర్ వి అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్. తిరుపతయ్య సత్యం ఆంజనేయులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాల సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసిన పేరెంట్స్ కమిటీ



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాలలో అనేక సమస్యలున్నాయని వాటిపైన చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజావాణి కార్యక్రమం భాగంగా సోమవారం కలెక్టర్ కార్యలయంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బాలిక గురుకుల పాఠశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్, రెగ్యులర్ టీచింగ్ స్టాఫ్ నియమించాలని, సరియైన మరుగు దొడ్ల, మంచి నీటి సమస్య, నాణ్యమైన భోజనం లేక పోవడం వంటి సమస్యలు గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్నాయి . 756 మంది విద్యార్థినులకు కేవలం 40 మరుగుదొడ్ల మాత్రమే ఉన్నాయని 20 మరుగుదొడ్లు మాత్రమే వాడుకలో ఉన్నాయి మిగతావి అసంపూర్తిగా ఉన్నాయని వాటిని రిపేర్ చేయవలసిందిగా కోరారు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థినుల చదువుపట్ల చాలా వెనకబడి పోయారని అదే విధంగా స్కూల్ కాంపౌండ్ వాల్ ఎత్తు తక్కువగా ఉన్నందున కుక్కలు లోపలకి వచ్చి విద్యార్థినులను కరువడం జరిగిందని అందుకు కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని గత నెల రోజుల నుండి దిన పత్రికలలో వరుస కథనాలు వచ్చిన కూడ అధికారుల స్పందన లేదు . గురుకుల పాఠశాల ఆవరణలో వేప చెట్టుకు పెద్ద తేనె తీగల తెట్టేను దసరా సెలవులలో తొలగించి ఇట్టి సమస్యల మీద అధికారులు దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలంటూ కోరారు.

## పియు అధ్యాపకుడు మదుకు డాక్టరేట్ : అభినందించిన రిజిస్ట్రార్, అధ్యాపకులు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో గణిత శాస్త్రం విభాగం యందు గత దశాబ్ద కాలంగా అధ్యాపకుడిగా పనిచేస్తున్న మోటమారి మధు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారని పియు సిబ్బంది సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.డా మద్దిలేటి పసుపుల పర్యవేక్షణ లో "న్యూమెరికల్ అప్రోచ్ ఆఫ్ హీట్ ట్రాన్స్ఫర్ ఎఫెక్ట్స్ ఆన్ కాసన్ నానోఫ్లుయిడ్ మోషన్ వయా స్ట్రెచింగ్ షీట్" (స్ట్రెచింగ్ షీట్ ద్వారా క్యాసన్ నానో ఫ్లూయిడ్ మోషన్ పై ఉష్ణ బదిలీ ప్రభావాల సంఖ్యా విధానం) అనే అంశం పై తీసిస్ సమర్పించారు.ఈయన తల్లిదండ్రులు బాలకిష్టమ్మ –స్వామి దాస్.ఈయన స్వగ్రామము, కుమ్మరోనిపల్లి,అమ్రాబాద్ మండలము నాగర్ కర్నూల్ జిల్లాకు చెందినవారు, వ్యవసాయ కుటుంబం. ఈయన విద్యాభ్యాసం పదవ తరగతి వరకు అమ్రబాదులోని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ అచ్చంపేట పట్టణంలో పూర్తి చేశారు, ఉస్మానియా యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో పీజీ చేస్తూనే ద్వితీయ సంవత్సరంలోనే సెట్, గేటులో అర్హత సాధించాడు. 2019లో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ అడ్మిషన్ పొందారు. డా మధుగతంలో పియూలో గణిత శాస్త్ర విభాగాధిపతిగా పనిచేశారు. ఈయన చేసిన పరిశోధనా పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్ లో ప్రచురితమయ్యాయి. పలు సదస్సులలో పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మధుని అభినందిస్తూ, విస్తృతంగా పరిశోధన చేయడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చునని అన్నారు. డాక్టర్ మధు మాట్లాడుతూ సుదీర్ఘ ప్రయాణంలో నా తోడున్న తన గురువులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, మిత్రులకు, భార్య భారతికి ధన్యవాదములు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్,డాక్టర్ రవికుమార్, డాక్టర్ భూమయ్య ,డాక్టర్ రవీందర్ రెడ్డి, సురేష్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జంగం విశ్వనాధ్, డాక్టర్ బషీర్ అహ్మద్, డాక్టర్ సోమేశ్వర్, డాక్టర్ రవి కాంత్ ,డాక్టర్ ఈశ్వర్, సోమేశ్వర్, డాక్టర్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి
### - యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆమనగల్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీలలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పిలుపు మేరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడమే గాక ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించామన్నారు, పోలీస్ కేసులతో ఎన్ని ఇబ్బందులు గురిచేసిన పార్టీ జెండా కింద పని చేశామని తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తామని వారికి వివిధ స్థాయిలలో స్థానం కల్పిస్తామని చెప్పారని గుర్తు చేశారు, రెండు మార్కెట్ కమిటీలలో ఆయా మండలాల్లో ఉన్న యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కు విన్నవించారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు, ఆమనగల్ మండల అధ్యక్షులు రాజశేఖర్, ఆమనగల్ టౌన్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు జావేద్, పర్వపాకుల రమేష్, రమేష్ గౌడ్ ,గొడుగు శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పోషకాహారం పై అవగాహన



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనికార్కొండ తాండ ఆంగన్ వాడి కేంద్రం లో పోషకాహార దినోత్సవం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎం రేణుకా దేవి.మాట్లాడుతూ ఈనెల 1నుండి 30 తారీఖు వరకు పోషకాహార మాసోత్సవాలు జరుపుకుం టున్నామని అందులో భాగంగానే ఈరోజు కారుకొండ అంగన్వాడి కేంద్రంలో జరుపుకుంటున్నామని. గర్భిణీలు బాలింతలు. పిల్లలు సమతులఆహారము తీసుకోవాలని. సీజనల్గా దొరికే పండ్లు తప్పనిసరిగా తినాలని ఆకుకూరలు కూరగాయలు రోజు ఆహారంలో ఉండేటట్లు చూసుకోవాలని మరియు చిరుధాన్యాలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీ సమతుల హారము తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం వంతులుగా ఉంటారని ఆమె సూచించారు. పౌష్టికాహారము చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతాయి అని అన్నారు అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహారము సద్వినియోగము చేసుకోవాలని గర్భిణీ లకు బాలింతలకు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు యాదమ్మ. హైమవతి .సెక్టార్ మీటింగ్ జరుపుకునందువలన సెక్టార్ అందరు టీచర్లు .తల్లులు ఆశ కార్యకర్తలు. మహిళా సంఘము గ్రూపు సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని స్థానిక ఏరియా ఆస్పత్రిలో మల్దకల్ మండల విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ బి.వెంకట రాములు పేషంట్ లకు పండ్లు పంపిణీ చేశారు. వెంకట రాములు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మనిషికి అవయవ భాగాలలో అతికీలకమైనది గుండె అని, అలాంటి గుండె ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గుండెను సరైన విధంగా కాపాడుకోకపోతే కుటుంబంలోని పెద్ద దిక్కుని కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. ప్రతి మనిషి వైద్యుల సూచనలు తప్పని సరిగా పాటిస్తూ.. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పేషంట్ల కు గుండె యొక్క ప్రాముఖ్యత ను తెలియజేస్తూ, వారికి పండ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజ్వారం ఎస్.తిరుమలేష్ పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. లక్ష్మినారాయణ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి.లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ బి.యం. సంతోష్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంతకుముందు జిహెచ్ఎంసి, హైదరాబాదులో ల్యాండ్ అక్విజేషన్ విభాగంలో పనిచేసి జిల్లాకు అదనపు కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. ప్రస్తుతం అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు యధావిధిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ అక్విజేషన్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. కలెక్టరేట్ ఏ.ఓ. వీరభద్రప్ప కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

## మస్తీపూర్ విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



**అమరచింత, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లో బహుమతులను సాధించిన మస్తిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మస్తిపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు. ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులు మస్తీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హారిక, లావణ్య, చందు లు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని గెలుచుకొని పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చారని ఎంఈఓ భాస్కర్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు సాధించిన బహుమతులను మైక్రోస్కోప్ కిట్టును, ఫిజిక్స్ సమాంతర ట్రైనీ పరికరాలను పాఠశాలకు ఆ విద్యార్థులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటన్న, పాఠశాల పూర్వపు ప్రధానోపాధ్యాయులు అగ్రిప్ప, జన విజ్ఞాన వేదిక నాయకులు ఆదాం, వేణు చారి, రాములు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్. ప్రభాకర్, ఎం. పాండు, రామన్ గౌడు, నాగరాజు పాల్గొన్నారు.

## వనభోజలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు




**అలంపూర్ మేజర్ న్యూస్:** స్వచ్ఛత ఈ సేవలో భాగంగా సోమవారం రోజు మున్సిపల్ కమిషనర్ సరస్వతి చైర్మన్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బందితో వనభోజనంలో పాల్గొనడం జరిగింది. మున్సిపల్ సిబ్బందితో గాంధీ విగ్రహం నుండి తుంగభద్ర బ్రిడ్జి వరకు తూర్పు రన్ మరియు పారిశుద్ధ్య కార్మికులకు వనభోజనాలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలంపూర్ మున్సిపల్ లో మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు వనభోజనాలు నిర్వహించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుష్పలత ,జూనియర్ అసిస్టెంట్ నారాయణ ,వెంకట్ రాములు ,వార్డ్ ఆఫీసర్లు రామకృష్ణ ,నితీష్ కుమార్,కృష్ణ, షేక్షా, ఆంజనేయులు శానిటేషన్ ఇనిస్పెక్టర్ మద్దిలేటి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ

### - సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని శాంతినికేతన్ గ్లోబల్ స్కూల్లో సోమవారం స్వేరోస్ మరియు విస్డం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల బహుమతుల ప్రాధాన్యత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ల యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి,మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు, విద్యతోనే పేదరికం తొలగించవచ్చని తెలియజేశారు. నిర్వాకులు నాగర్‌కర్నూల్ స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ అసెంబ్లీలో 5 మండలాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా సుమారు 200 మంది పైగా విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు అని తెలియజేశారు. ఈ పోటీలో నాగర్ కర్నూల్ అసెంబ్లీ మొదటి బహుమతి తెలకపల్లి మండలానికి చెందిన ప్రాపుణ్య,రెండవ బహుమతి భరణి, కెరలిన్,మూడో బహుమతి నాగర్‌కర్నూల్‌కి చెందిన రోషన్ బహుమతులను %ఎదీ% గెలుచుకున్నారని తెలియజేశారు. అనంతరం బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు..ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ సురేందర్,ప్రిన్సిపల్ దీప సెబాస్టియన్,ఉపాధ్యాయులు పరశురాములు, రమేష్, తిరుపతయ్య, వెంకటేష్, స్వేరో నాయకుల సంపత్ కుమార్, మబ్బు రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోగులాంబ దేవి నవరాత్రులకు రావాలని మంత్రులకు ఆహ్వానం









**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మూడో తేదీ నుండి ప్రారంభం అవుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అట్టి నవరాత్రి ఉత్సవాలకు రావాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , మహబూబ్నగర్ బిజెపి ఎంపీ డీకే అరుణకు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి లకు ,ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ సోమవారం రోజు నవరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వారికి అందించారు. ముందుగా మంత్రులకు ఆలయ ఈవో ప్రధాన అర్చకుడు వారికి శాలువతో ఘనంగా సన్మానించి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 5వ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా హాజరవుతామని మంత్రులు తెలిపారు.

## ప్రమాదంలో పడుతున్న భూత్పూర్ రిజర్వాయర్ ఆయకట్టు

### - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి, మహేశ్వర్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో సోమవారం రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా వివక్షకు గురికాబడి కేవలం మిట్ట పంటలతో జీవనం సాగిస్తున్న మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్ నర్వ అమరచింత మండలాల రైతుల ఆశాజ్యోతిగా మారి గత 8 సంవత్సరాల నుండి దాదాపు 40 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న బీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా భూత్పూర్ రిజర్వాయర్ కేవలం 1.3 టిఎంసిల నీటి నిల్వసామర్థ్యంతో నిర్మించి దాదాపు 40 వేల ఎకరాలకు ఆయకట్టును నిర్ణయించినారు. అని తెలిపారు.. కానీ ప్రస్తుత ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూత్పూర్ రిజర్వాయర్ నుండి జీవో నెంబర్ 14 ద్వారా నీటిని తీసుకుపోవడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసినది అని అన్నారు. కానీ ఈ భూత్పూర్ రిజర్వాయర్ నుండి నారాయణపేట కొడంగల్ కు తీసుకువెళ్తే భూత్పూర్ రిజర్వాయర్ కింద ఉన్న గ్రామాల ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉన్నది, ఎందుకనగా భూత్పూర్ రిజర్వాయర్ ను కృష్ణానదిలో వరద వచ్చినప్పుడు మాత్రమే మోటార్స్ ద్వారా పంపింగ్ జరుగుతుంది. దీని యొక్క సామర్థ్యం కూడా 1.3 టిఎంసి మాత్రమే కనుక నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకములకు కృష్ణానది బ్యాక్ వాటర్ నుండి పంపింగ్ ద్వారా తీసుకువెళ్తే అక్కడ రైతులు కూడా న్యాయం జరిగి నీళ్లు పారడానికి అవకాశం ఉన్నది అని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రివర్యులు మరియు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ప్రత్యేకంగా ఈ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఈ నిర్ణయాన్ని పునర్ ఆలోచించి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూత్పూర్ రిజర్వాయర్ నుండి కాకుండా జూరాల బ్యాక్ వాటర్ నుండి తీసుకొని వెళ్తే ఈ ప్రాంతానికి న్యాయం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ ఎం లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ శంకర్, శ్రీకాంత్ రెడ్డి, రాంపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఐసిడియస్ సిడిపిఓ దమయంతి



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజంలో వృద్ధుల పట్ల కొనసాగుతున్న నిరాదరణను తగ్గించి వారి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల వారోత్స వాలలో భాగంగా సోమవారం లింగాలలో వృద్ధుల సంరక్షణ బలోపేతం–మద్దతు ప్రాముఖ్యత గూర్చి మండల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వృద్ధుల మద్దతునిస్తూ వృద్ధుల శ్రేయస్సు సమాజంలో వారి భాగస్వామ్యం, ప్రాముఖ్యత గురించి అభినందించడం కోసం ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృద్ధుల త్యాగాలపై నిర్మించుకున్న జీవితాల్లో వారికి చోటు లేకుండా పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, పెద్దల పోషణ సంక్షేమ చట్టం చేసిందని గుర్తు చేశారు. కన్నవారికి చివరి దశలో అన్ని విధాలుగా అండగా నిలిచి ఆకలి తీర్చాల్సిన బాధ్యత సంతానంపై ఉందని దీన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు ఏడు ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. వృద్ధుల రక్షణ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక కృషి చేయాలని సూచించారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, ఆదరణ పెంచేందుకు, వారి నుంచి సమాజం నేర్చుకోవాల్సిన అనుభవపాఠాల ఆవశ్యకతపై,వారి సమస్యల పరిష్కారాలపై తీసుకోవాల్సిన పనులపై, కుటుంబ సభ్యుల నుంచి ఎదుర్కొనే వేధింపుల నివారణకు, వారికి ప్రయాణాల్లో రాయితీలపై, ఫించన్లపై, ఉచిత వైద్యంపై సమావేశంలో చర్చించారు. వృద్ధులను సన్మానించి వారికి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గిరిజ, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇప్పటినుండి కెరీర్ పై దృష్టి సారించాలి -ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై ఎస్సై వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణకు గురై ప్రేమ వ్యామోహం అంటూ చదువుకు దూరంగా ఉండరాదని చదువుపై శ్రద్ధ కనబరచి, జీవిత లక్ష్యం కెరీర్ పై ఇప్పటి నుండి దృష్టి సారించాలని తెలిపారు. ఈ వయస్సులో చదువుని నెగ్లెట్ చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని కావున ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖపడతారని తెలిపారు. లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ గాయత్రి, ప్రిన్సిపల్ రామకృష్ణ, పిసి లు గోపాల్, రజిత, నరసింహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి 20 లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను అందజేసిన గ్రామీణ వికాస్ బ్యాంక్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ వారు ఇన్సూరెన్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ ఇటీవలే మరణించగా ఇన్సూరెన్స్ 20 లక్షల చెక్కును బోయ వెంకటేష్ భార్య బోయ బాల కిష్టమ్మ కు గ్రామీణ వికాస్ బ్యాంకు వారు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ అంజని రామన్ సింగ్ మాట్లాడుతూ బ్యాంకులో అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఇన్సూరెన్స్ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవికిరణ్ యాదవ్ మాజీ సర్పంచ్ హరిత బాలకృష్ణ గ్రామీణ వికాస బ్యాంక్ రీజినల్ మేనేజర్ రంజిత్ నోడల్ ఆఫీసర్ శివకుమార్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం తెలిపారు. సోమవారం "స్వచ్ఛత హాయ్ సేవ కార్యక్రమం పై విద్యార్థులు, పురపాలక సంఘ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులతో కలిసి ప్రభుత్వ పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు, కమిషనర్ మహబూబ్ షేక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహాజన సభ జయప్రదం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** యన్మన్ గండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1ఏప్రిల్ 2024 నుండి29 సెప్టెంబర్2024 వరకు జమా ఖర్చుల గురించి 2023-2024వార్షిక సంఎంగాను ఆడిట్ రిపోర్ట్ చర్చించి, తీర్మానించి, ఆమోదించుటకై సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ప్రాంగణంలో చైర్మన్ మాడెమోని నరసింహులు అధ్యక్షతన జరిగింది ఈసమావేశానికి పాలకవర్గ డైరెక్టర్లు అన్ని గ్రామాల రైతు సంఘాల నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా.మహాజనసభకు అధ్యక్షత వహించిన చైర్మన్ మాడేమోని నరసింహులు మాట్లాడుతూ రైతులకు మన సొసైటీ ద్వారా ఎరువులు,విత్తనాలు సకాలంలో కొరత లేకుండా సబ్సిడీలో అందరికీ అందించడం జరిగిందని రుణమాఫీ 105 మంది రైతులకు గాను 35 లక్షల మాఫీ చేసిందని ఇంకా72 లక్షలు మాఫీ విడుదల కావలసి ఉన్నదని రుణమాఫీ అయినవారికి మళ్లీ కొత్త రుణాలు ఎకరాకు 40 వేలు చొప్పున ఇస్తున్నారని ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సదుపాయాలు ఎరువులు, విత్తనాలు, రుణాలు సకాలంలో కల్పించే దిశలో వెళ్తున్నాయని మేమందరం పాలకవర్గం కూడా రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నాం.మండల పరిధిలోని యన్మన్ గండ్ల అయ్యప్ప కొండ దగ్గర 5ఎకరాలలో గోదాములను ప్రభుత్వ సహకారంతో పూర్తి చేయదలుచుకున్నాం. కారుకొండ దగ్గర ఉన్న భవనానికి కొన్ని మరమ్మతులు చేయించి ఉపయోగించుకునే విధంగా తయారు చేస్తామని మన సింగిల్ విండోద్వారా విద్యరుణాలు కూడా అందిస్తున్నాం అవసరమైన వాళ్ళు ఉపయోగించుకోవచ్చని కోరారు ఈసమావేశానికి సీఈవో హన్మంతు ఆడిటర్ లావణ్య నాయకులు నవబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,మెండే లక్ష్మయ్య, గండు చెన్నయ్య,మధుసూదన్ రెడ్డి.పాలకవర్గ డైరెక్టర్లు రాగుల వెంకటేష్, అంకం ఆంజనేయులు, శశిధర్ రెడ్డి,గురుకుంట ప్రతాప్, సిద్దిరాంరెడ్డి, పోమాలశ్రీనివాస్‌గౌడ్, నాగఅంజయ్య,బైండ్లబాలమ్మ,రాజు నాయక్ పాల్గొన్నారు.

## నవాబుపేట్‌లో ప్రజావాణి ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ ఆదేశానుసారం ఈరోజు 30 సెప్టెంబర్ సోమవారం నుండి మండల ప్రజావాణిలో ప్రజల సమస్యలను వినతులరూపంలో స్వీకరించి వీలైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరించుటలో భాగంగా ఈరోజు ఉదయం 10:30 నిమిషాలకు నవాబుపేట్ మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజావాణి ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ శ్రీనివాసులు,ఎస్ఐ విక్రమ్,ఎంపీఓ బద్రూ నాయక్ మండల స్థాయిలో గల ప్రభుత్వ అధికారులందరూ తహసిల్దార్ నుండి పంచాయతీ కార్యదర్శుల వరకు హాజరయ్యారు,ఈరోజు మధ్యాహ్నం2 గంటల వరకు ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు.

## బతుకమ్మ సంబరాలలో కేజీబీవీ విద్యార్థినీలు



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని 2018, 19 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 2024 సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రతి కేజీబీవీ ప్రభుత్వ బాలికల పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కేజీబీవీ బాలికల పాఠశాలలో సోమవారం రోజు పాఠశాల ఎస్ఓ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల వేడుకలను బాలికలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీలు బతుకమ్మ పూలను పెద్ద ఎత్తున సమీకరించి పాఠశాలలో వేడుకలను అందరూ ఆకర్షించుకునే విధంగా బతుకమ్మ పూలను ఏర్పాటు చేసుకొని సంబరాలను నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ వేడుకలలో భాగంగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో విద్యార్థినేలచేత ఉపాధ్యాయుల చేత బతుకమ్మ వేడుకలు నిర్వహించామని పాఠశాల ఎస్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు కల్తీ పై గద్వాల హిందు సంఘాల నిరసన : జిల్లా కలెక్టర్ కు మెమోరాండం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తిరుపతి లో వెంకటేశ్వర స్వామి లడ్డు కల్తీ పై గద్వాల హిందు సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానం లో భక్తులకు ఇచ్చే లడ్డు కల్తీ పై దేశ వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని అపవిత్రం చెయ్యడానికి ఎన్నో రకాలుగా ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పుడు కొన్ని వందల ఏళ్ల క్రితం నుంచి అత్యంత పవిత్రంగా తయారవుతున్న లడ్డులో ఆవు నెయ్యిలో జంతువుల కొవ్వును కలిపి శ్రీవారి లడ్డూ ను అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను నాశనం చేశారన్నారు. అన్య మతస్తులను ప్రోత్సహించి వారిని హిందు ఆలయాల్లో ఉద్యోగాలు ఇప్పించారని మండి పడ్డారు. చర్చిలకు, మసీదులకు స్థలాలు ఇచ్చి తిరుపతి ని నాశనం చెయ్యాలని చూస్తున్నారని, గత ప్రభుత్వం లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వీటన్నింటికి కారణమయ్యాడన్నారు. ప్రతి ఒక్క హిందువు సనాతన ధర్మాన్ని కాపాడుకోవడాని ప్రత్యేక్షంగా, పరోక్షంగా పని చెయ్యాలని, అందరూ కలిసికట్టుగా ఉండకపోతే భవిష్యత్ లో సనాతన ధర్మం నాశనం అయితే ప్రపంచంలోనే ఏ దేశం బాగుండదని విహెచ్పి నాయకులు హెచ్చరించారు. దేవుణ్ణి మొక్కడమే కాకుండా మన సనాతన ధర్మానికి అపదొస్తే అడ్డుగోడగా నిలబడి సనాతన ధర్మాన్ని కాపాడి భవిష్యత్ తరాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామ చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, విహెచ్పి జిల్లా అధ్యక్షుడు ఫణి మోహన్రావు విజయ్, జగదీశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, చిత్తారి కిరణ్,గాంజా సాయి, మోహన్ రెడ్డి, పవన్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రిని పరామర్శించిన గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం హైదరాబాదు లోని మంత్రి నివాసంలో పరామర్శించారు. ఆయన తండ్రి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు.

## అమ్మ వారి విగ్రహనికి 31,000 విరాళం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు దండు అయ్యప్ప.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలోని కర్రెమ్మ ఆలయం దగ్గర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కర్రెమ్మ ఆలయ నిర్వహకులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి శరన్నవరాత్రులు పూజా కార్యక్రమాలు నిర్వహించడానికై నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు దండు అయ్యప్పను కోరగా వారి మాటను మన్నించి వెంటనే నగదు రూపేనా 31,000 రూపాయలు కర్రెమ్మ ఆలయ నిర్వాహకులకు ఆయన మనవరాలు గారాలపట్టి చేత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బొజ్జన్న, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల స్కీమ్ డీడీల డబ్బులు వాపస్

**- 295 మంది ఖాతాలో కోటి 29 లక్షలు జమ**

**- ధన్యవాదాలు తెలిపిన కుర్వసంఘ నేతలు**



**మక్తల్ మేజర్‌న్యూస్:** నారాయణపేటజిల్లాలో గత ప్రభుత్వ హయాం లో గొర్రెల పంపిణీ స్కీమ్ లో భాగంగా డీడీలు కట్టిన వారికి నగదు వారి ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి జమ చేసిందని నారాయణపేట జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు టి.నాగరాజు తెలిపారు. 295 మంది గొర్రెల పెంపకదారులు తలా రూ. 43,750 చొప్పున మొత్తం కోటి 29 లక్షలు డీడీల రూపంలో చెల్లించగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో డీడీల నగదు కోటి 29 లక్షలు ఖాతాల్లో జమ చేశారని, ఈ సందర్భంగా ప్రత్యేకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో డీడీలు చెల్లించినా గొర్రెలు పంపిణీ చేయకపోగా కనీసం నగదు సైతం తిరిగి ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం డీడీల సొమ్ము వెంటనే వాపస్ చేసిందని, సహకరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు సీఎం రేవంత్ రెడ్డి కి సైతం ధన్యవాదాలు చెబుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాదాసి కుర్వ సంఘ నేతలు తాలూకా గౌరవాధ్యక్షుడు ముస్లాయిపల్లి రాజు, గౌరవాధ్యక్షులు శరణప్ప, ఉట్కూర్ మండల అధ్యక్షుడు లింగప్ప, గజలప్ప, అంజప్ప, రమేశ్, నర్సింహ, పాల్గొన్నారు.

## పాలమూరు అధ్యాపకురాలికి డాక్టరేట్

**- లంబాడ విద్యార్థుల పై పరిశోధనకు గాను డాక్టరేట్**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలో గత ఎనిమిది సంవత్సరాలుగా అధ్యాపకురాలుగా సేవలందిస్తున్న జయ నాయక్ అకడమిక్ యాంగ్జైటీ మరియు సెల్ఫ్ ఎఫికెసి ఆఫ్ ట్రైబల్ (లంబాడ) స్టూడెంట్స్ ఇన్ లర్నింగ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లి అనే అంశంపై ప్రొఫెసర్ మేరి సునంద పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం సమర్పించినందుకుగాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు జయ నాయక్ కు అత్యున్నత డాక్టరేట్ డిగ్రీ అవార్డు అందజేశారని పియు సిబ్బంది సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జయ నాయక్ ప్రాథమిక విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలలోని పూర్తిచేసి, పాలమూరు విశ్వవిద్యాలయం నుండి ఎం. ఏ. ఇంగ్లీష్ మరియు ఎం.ఎడ్. పూర్తిచేసి 2016 నుండి ఇదే పాలమూరు విశ్వవిద్యాలయంలో నానమ్మ చంద్రమ్మ ఆశయాలకు అనుగునంగా అధ్యాపకురాలుగా సేవలందిస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి సైకాలజీలో కూడా పీజీ పూర్తి చేశారు. విద్య విభాగంలో నెట్ పరీక్ష కూడా ఉత్తీర్ణత సాధించారు. పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి తండాకు చెందినటువంటి మణెమ్మ, శంకర్ ల ఏకైక పుత్రిక అట్టడుగు నుంచి ఉన్నత స్థాయి విద్యను పూర్తి చేసినందుకు తల్లిదండ్రులు మరియు భర్త శ్రీనివాస్ నాయక్ ఎంతో సహకరించారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అభినందిస్తూ, ఇక్కడే ఎం.ఎడ్. పూర్తి చేసి, త్వరగా పిహెచ్డి అవార్డు పొందిన సందర్భంగా విశ్వవిద్యాలయం పరిశోధనలను చాలా ప్రోత్సహిస్తుందని ఇంకా మంచి మంచి పరిశోధన గ్రంథాలు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జయనాయక్ ను ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహులు, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్, హెడ్ డాక్టర్ జంగం విశ్వనాథ్ మరియు తోటి అధ్యాపక-అధ్యాపకేతర బృందం, విద్యార్థులు సన్మానించారు.

## శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుంది : ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని బట్టి పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కోవలని సూచించారు. భార్యాభర్తల ఫిర్యాదులు 02 ,పరస్పర గొడవలు 03 ,భూ తగాదాలు 07 పిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## వైద్యులతో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వైద్య సిబ్బందితో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలని. ఆసుపత్రికి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యులు సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆసుపత్రిలోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వార్డులను కలియ తిరుగుతూ పేషెంట్లను వారికి అందుతున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుపెర్డెంట్ డాక్టర్ ప్రభు , డిసిహెచ్ రామకృష్ణ , మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ యార్డ్ చేర్మన్ రజిత మల్లేష్, వైద్యులు మహేష్, ప్రదీప్, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్ , పారామెడికల్ ఆయుష్ ఆరోగ్యశ్రీ మిత్ర , అని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు రాజీనామా చేయడం వలన ఏర్పడిన ఖాళీని భర్తీ చేయుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీలో కనీసం 55 శాతం మార్కులు అలాగే ఎస్సీ, ఎస్టీలు 50% మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీ.హెచ్ డి , నీట్, సెట్ కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల మూడో తేదీ వరకు కళాశాలలో దరఖాస్తులను అందించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక ఎంపిక తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు



**దేవరకద్ర మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సోమ వారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం సందర్భంగా గ్రామంలోని మండలంలోని సమస్యలు ఏమైనా ఉంటే ఫిర్యాదు చేయాలని తెలపడంతో నేడు వివిధ సమస్యల పైన నాలుగు ఫిర్యాదులు ఇవ్వడం జరిగిందని స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు తెలియజేశారు ఫిర్యాదులకు సంబంధించి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని మండల అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**కోస్గి మేజర్ న్యూస్:** నారాయణ పెట్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన వార్ల విజయకుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మండల పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా తనను నియమించినందున ముఖ్యమంత్రిని కలిసి శాలువతో సన్మానించారు.అదే విధంగా పార్ట్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ని కూడా ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకముతో గ్రంథాయల చైర్మన్ గా నియమించారని, ఆయన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో పార్టీ నాయకులు రఘువర్ధన్ రెడ్డి, వార్ల బల్ రాజ్, భోగారం ప్రభాకర్, హరికుమార్, హాజీ, భాను నాయక్, బెజ్జు రామచందర్,ఆశి రెడ్డి,టెంట్ నర్సింహ, కోనేరు వెంకటయ్య వెంకటేశ్వర రెడ్డి తదితరులున్నారు.

## టీమిరిస్ బాలికల పాఠశాలల్లో కరాటే శిక్షణ ప్రారంభించిన టి.జి.ఎం.ఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్లాకోత్వాల్





**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ లోని టీమిరిస్ పాఠశాలలో కింగ్ షో తో కాన్ కరాటే దు ఇండియా ఆధ్వర్యంలో కరాటే శిక్షణ ప్రారంభం. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభచాటాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రం భగీరథకాలనీలో మైనార్టీ బాలికల గురుకుల 1, 2, 3 పాఠశాలల సముదాయంలో కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో రాణిలక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ పథకం కింద బాలికలకు కరాటే శిక్షణను టీజీఎంఎఫ్ సీ చైర్మన్ కొత్వాల్, మరియు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, శిక్షణ తరగతులను ప్రారంభించారు. కొత్వాల్ మాట్లాడుతూ కరాటే శిక్షణతో బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బాలికల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టిమిరిస్ గురుకుల పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధిలోకి తీసుకొస్తుందన్నారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రీ కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్వీయరక్షణ కోసం బాలికలు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. కరాటే శిక్షణను , తిమిరిస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ ఎల్ సీ ఖాజా బావుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలపాటు కరాటే శిక్షణ ఏర్పాటు చేసిందన్నారు. కింగ్ షో తో కాన్ కరాటే దూ ఇండియా మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ అందజేస్తారని తెలిపారు. మంచి ఆరోగ్యకరమైన ఫిట్నెస్ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల బాలికల పాఠశాలల ప్రిన్సిపాల్ కె. లక్ష్మి, శ్రీదేవి, కె.సురేఖ, కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, కాంగ్రెస్ నాయకులు అజ్మత్అలీ, అవేజ్ అహ్మద్, అక్బర్, షా పైసల్ జాకీర్, సీనియర్ కరాటే మాస్టర్ తాజుద్దీన్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అర్ష్ జమీల్ , నేహా ఫాతిమా, మరియా బేగం పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన కేక్ ను మాజీ జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము, మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కోట రాము ఆధ్వర్యంలో కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.దేవరకద్ర అభివృద్ధికి అంకితభావం తో పనిచేసిన అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే అల అంటూ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బి ఆర్ఎస్ ను వచ్చే ఎన్నికల్లో ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ఇప్పటినుంచి సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. ఉంద్యాల గ్రామంలో మండల యువజన విభాగం అధ్యక్షులు బండారి మహిపాల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అరటి పండ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శీల గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమాచార హక్కు చట్టం -2005 అవగాహన సదస్సు కార్యక్రమ సమావేశానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు, ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని , సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రిషి కుమార్ ముదిరాజ్ ,ఆర్టీఐ పీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పంతిగి చిన్నయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ,నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్ , మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు గోపాల్ , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్ , అసెంబ్లీ కమిటీ సభ్యులు సంద కృష్ణ , వెంకటన్న, మురళి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుకు ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** వానకాలం పత్తి కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్ లో నిర్వహించిన వానకాలం పత్తి కొనుగోలు జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం వానకాలం పత్తికి క్వింటాలుకు 7,521 రూపాయలు ప్రకటించిందని తెలిపారు. రైతులు తేమశాతం 12 కు మించకుండా పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా ముందుగానే అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు పత్తి అమ్మిన తర్వాత అందుకు సంబంధించిన డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేందుకు బ్యాంకుకు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసేలా అవగాహన కల్పించాలని చెప్పారు. కాగా మహబూబ్‌నగర్‌జిల్లాలో మహబూబ్ నగర్,బాదేపల్లి మార్కెట్ యార్డ్ లలో ప్రతి సీజన్లో పత్తిని కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా పత్తి కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమని, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్టిఓ, జిల్లామెట్రాలజీ అధికారులు, జిన్నింగ్ మిల్లులు,పత్తి రైతులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

www.suryaa.com

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757